మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

న్యాయం అందరికీ సమానం కాదా?

సీమెన్స్ నిధుల మళ్లింపుపై పూర్తి జవాబుదారీతనాన్ని నిర్ధారించేందుకు తీసుకున్న చర్యలను ఈడీ వెల్లడించాలి. రూ.2 వేల కోట్ల అనుమానాస్పద లావాదేవీలు, రూ.118 కోట్ల ఐటీ నోటీసు, మాజీ ఈడీ అధికారి బొల్లినేని గాంధీపై కేసుల విషయంలో కేంద్ర సంస్థలు స్పష్టత ఇవ్వాలి. ఎవరి మీద కేసు ఉన్నా విచారణ జరగాల్సిందే. ఎవరు అధికారంలో ఉన్నా చట్టం ఒకే విధంగా అమలవ్వాల్సిందే. ప్రజాధనం దారిమళ్లితే ఎక్కడకు చేరిందన్నది తేలాలి. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. నష్టం రాబట్టాలి. రాజకీయ నాయకుల పేర్లను బట్టి దర్యాప్తు ప్రమాణాలు మారుతున్నాయన్న అనుమానాలకు తావులేకుండా కేంద్ర సంస్థలు తమ నిష్పాక్షికతను నిరూపించుకోవాలి.